అద్దె బస్సుల్లో నుంచి డీజిల్ మాయం

పరకాల, డిసెంబర్ 15 : సర్వీసింగ్ సెంటర్‌లో ఉన్న ఆర్టీసీ అద్దె బస్సుల్లో నుంచి డీజిల్ మాయమైన ఘటన పరకాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకుడు రాజేశ్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని హనుమకొండ రోడ్డులోని శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి సర్వీసింగ్ సెంటర్‌లో ఆర్టీసీ అద్దె బస్సులు రిపేరింగ్ చేస్తారు. ఈ క్రమంలో 14వ తేదీన తెల్లవారుజామున సర్వీసింగ్ సెంటర్‌లో ఉన్న బస్సులో నుంచి 150లీటర్ల డీజిల్, మరో బస్సులో నుంచి 200లీటర్ల డీజిల్ గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు తెలిపారు. కాగా, ఈ ఘటపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రాజేందర్ పేర్కొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

పరకాల, డిసెంబర్ 15 : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగడంతో పాటు శారీరకంగా దృఢంగా ఉంటారని తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్లా ఖాన్ అన్నారు. పరకాల అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కబడ్డీ జట్టు ఎంపిక పోటీల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ క్రీడలు అవసరమని, క్రీడల్లో రాణించే విద్యార్థులు చదువులోనూ ముందంజలో నిలుస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు పసుల రమేశ్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు గూడెల్లి సదన్‌కుమార్, గోవింద సురేశ్, దేవయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

క్రీడాకారులతో కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్లా ఖాన్

పరీక్షల నిర్వహణను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద

నగరంలోని పరీక్ష కేంద్రం వద్ద తమ రూమ్ నంబర్లను చూసుకుంటున్న అభ్యర్థులు

ప్రశాంతంగా గ్రూప్ -2 పరీక్షలు ప్రారంభం

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన అధికారులు
- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద

హనుమకొండ, డిసెంబర్ 15 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ - 2 పరీక్షలు మొదటి రోజు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు ప్రారంభించినట్లు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సత్యశారద తెలిపారు. జిల్లాలో మొత్తం 82 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, పరీక్షకు మొత్తం 33,006 మంది అభ్యర్థులకు 16,312 మంది హాజరు కాగా, 16,694 మంది గైర్హాజరయ్యారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్, ఎస్ఆర్ కళాశాల, వరంగల్ పబ్లిక్ స్కూల్, మాస్టర్జీ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించి సూచనలు, సలహాలు చేశారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు (ఓఎంఆర్) పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని, సిబ్బంది అంతా పరీక్షలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా? లేదా అన్నది గమనించారు. ఆది, సోమవారాల్లో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు.

నేడు బల్దియా గ్రీవెన్స్

వరంగల్, డిసెంబర్ 15 : గ్రేటర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని తెలిపారు. అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు.

ఐక్యతను చూసి తట్టుకోలేక ఆరోపణలు

ఐనవోలు, డిసెంబర్ 15 : తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ ఐక్యతను చూసి తట్టుకోలేని కొంతమంది ట్రెంగ్ర ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని జిల్లా అధ్యక్షుడు మరుపట్ల మల్లయ్య ఒక ప్రకటనలో ఆరోపించారు. రెవెన్యూ శాఖలో పని చేస్తున్న నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సమస్యలను ఇప్పటివరకు పరిష్కరించలేదని, అందుపల్లే ట్రెంగ సంఘాన్ని స్థాపించినట్లు తెలిపారు. ట్రెంగ సంఘం ఆఫీస్ సబార్డినేట్ నుంచి సీనియర్ అసిస్టెంట్, ఎంపీఎఫ్‌వో, మండల సర్వేయర్ వరకు వారివారి సమస్యల పరిష్కరం కోసం కృషి చేస్తున్నదన్నారు. ట్రెంగ సంఘం ఐక్యంగా ముందుకుసాగుతుంటే కొంతమంది ఉన్నతాధికారులు కావాలనే విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారన్నారు. ట్రెంగ సభ్యులందరు అధైర్యపడొద్దని, ఎంత మంది ఎన్ని విధాలా ప్రయత్నించినా ట్రెంగ ఐక్యతను విచ్ఛిన్నం చేయలేరన్నారు.

కొమ్మ కొమ్మకూ గూడు!

శాయంపేట డిసెంబర్ 15 : చిటారు కొమ్మన పిచ్చుక గూళ్లు ఆకట్టుకుంటున్నాయి. శాయంపేటలోని ఓ బావి ఒడ్డున ఉన్న తుమ్మ చెట్టు కొమ్మలకు పిచ్చుకలపై కనువిందు చేస్తున్నాయి. ఒక్కో గడ్డిపరకతో గూళ్లు కట్టుకున్న తీరు కట్టిపడేస్తున్నది.

రేపు పాన్‌షాపుల బంద్

హనుమకొండ, డిసెంబర్ 15 : జిల్లాలో మంగళవారం పాన్‌షాపులు బంద్ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు సంగ కుమారస్వామి యాదవ్, జిల్లా కార్యదర్శి ఎన్ సతీశ్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే హనుమకొండ లష్కర్ బజార్‌లోని శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో ది హనుమకొండ పాన్ మర్చంట్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఉదయం 10గంటలకు జరుగుతుందని, జిల్లాలోని పాన్‌షాప్ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. పాన్ ధరల సవరణ, నూతన కమిటీ ఎన్నిక, సభ్యత్వ నమోదుపై చర్చిస్తామని పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఏకు శంకర్

పరకాల, డిసెంబర్ 15 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ అన్నారు. పట్టణ కేంద్రంలో జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు కొమ్ముకాస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. లేదంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రేణిగుంట్ల శివకుమార్, బొమ్మకంటి శంకర్, శోభన్, రఘుపతి, మంగళపల్లి కుమార్, చంద్రమౌళి, తిక్క శ్రీను, శంకర్, విక్రమ్, దిలీప్, రఘు, భరత్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

హసన్‌పర్తి, డిసెంబర్ 15 : మతోన్మాద శక్తుల నుంచి భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఎం జిల్లా 2వ మహాసభలకు ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్పు చేయడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నదని, ప్రజలు అడ్డుకోవాలని కోరారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక పేరుతో ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని, పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టడం కోసం బీజేపీ ప్రయత్నిస్తున్నదన్నారు. దీన్ని ప్రజలు వ్యతిరేకించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, రమేశ్, రాములు పాల్గొన్నారు.

పొలాల్లో వరి కొయ్యలను కాలుస్తున్న దృశ్యం

వరి కొయ్యలను కాల్చొద్దు..

శాయంపేట, డిసెంబర్ 15 : వరి కోతలు పూర్తయ్యాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఇంటికి చేర్చారు. ఈ తరుణంలో రైతులు యాసంగి సాగుకు సిద్ధమవుతున్నాడు. వందలాది ఎకరాల్లో గ్రామాల్లో ఎక్కడ చూసినా వరి కొయ్యలను పొలంలోనే కాల్చివేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీని వల్ల దట్టంగా పొగ వ్యాపించి వాతావరణం కాలుష్యంగా మారుతున్నది. భూమి సారవంతం కోల్పోతున్నది.వరి కొయ్యలను కాల్చకుండా పొలంలోనే కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారి నేలకు కావాల్సిన నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి ఎరువు అందుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల పంట దిగుబడి పెరుగుతుంది. హార్వెస్టర్‌తో కోత సమయంలో కిందకు కొయ్యలను కోయిస్తే అనుకూలంగా ఉంటుంది. పైగా కొయ్యలకు మంట పెట్టడం వల్ల చుట్టూ ఉన్న వరి కుప్పలు, ధాన్యం దగ్ధమైన ఘటనలు ఉన్నాయి. అవగాహన కల్పించేవారు లేక రైతులు తరచూ కొయ్యలను కాల్చివేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నది. వ్యవసాయ శాఖ అధికారులు చొరవ తీసుకుని అవగాహన చేపట్టాలని కోరుతున్నారు.

వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న డాక్టర్ కూరపాటి రమేశ్

కూరపాటి ఆస్పత్రిలో వెంకటేశ్వర్లుకు సన్మానం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 15 : హనుమకొండలోని కూరపాటి హాస్పిటల్‌లో బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత చిప్ప వెంకటేశ్వర్లుని ప్రముఖ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కూరపాటి రమేశ్ ఘనంగా సన్మానించారు. ఈ నెల 9న ఢిల్లీలో జరిగిన 40వ దళిత సాహిత్య అకాడమీ వార్షికోత్సవంలో వరంగల్ జిల్లా నుంచి జాతీయ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని కూరపాటి రమేశ్ అన్నారు. ఈ సందర్భంగా చిప్ప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తనకు ఢిల్లీలో అవార్డు ఇవ్వడం, ఇక్కడ సన్మానం జరగడం చాలా ఆనందంగా ఉన్నదన్నారు. పేదలు, వృద్ధులు, అనాథలకు కులమతాలకతీతంగా సేవ చేస్తున్న తనకు అవార్డు రావడం గర్వంగా ఉందన్నారు. పాము సత్యనారాయణ, దానం రాజయ్య, సిబ్బంది శ్రీకాంత్, సాధన పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు క్రీడాకారులు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 15 : వరంగల్ జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ సెలక్షన్స్ హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఉత్సాహంగా జరిగాయి. ఆదివారం ఉదయం తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి ఎంపిక పోటీలను ప్రారంభించారు. సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చాటారని, ఇందులో గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 22న నాగర్‌కర్నూల్ జిల్లాలో జరిగే 10వ తెలంగాణ స్టేట్ క్రాస్ కంట్రీ పోటీల్లో వరంగల్ జిల్లా తరపున పాల్గొంటారని వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ ఊర యుగంధర్‌రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు వాసుదేవరావు, సాంబమూర్తి, రజినీకాంత్, మహేందర్, బండి కృష్ణమూర్తి, అథ్లెటిక్స్ కోచ్ శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులతో అథ్లెటిక్స్ సెక్రటరీ సారంగపాణి, యుగంధర్‌రెడ్డి

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Kasthuri Krishnam Raju S/o: Chinna Ailaiah, Age 38 years, Occ: Agriculture, ,R/o: H.No. 1- 8. Jagannathapur, Jeelugula village Elkathurthy mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any ny claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the Parcel of House admeasuring 539.291 Square yards, Mangloor Tiles Plinth Area 647.68 Square feet's, bearing H.No. 1-10, within the boundaries on: North: House of Kasthuri Karre Rajaiah & Vallepu Sudhakar, South: GP Rond East: Jagannathpur to Kothulanaduma Main Road West: House of Kasthuri Odelu.

Is situated Jagannathpur village, Jeelugula (Revenue village) Elkathurthy mandal of Hanamakonda dist

Date: 15-12-2024

Sd/- **G. LAXMANA MURTHY,** ADVOCATE
20-123/1, Vidyanagar, Huzurabad. CELL: 94403 69866

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Lingala Akhil. S/o: Sampath, Age 25 years. Occ: Agriculture, R/o: H.No. 1-110, Chantaiahpally village Kothakonda Bheemadevarapally mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims. charges mortgages Sale agreements Court Attachinent, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

All that the Residential House with open place property bearing G.P House No. 1-1/85/4/5, to an extent of 270.86 Square yards equivalent to 226.47 Square meters, Bengulore Tiles Plinth Area 326.25 Square feet's, within the boundaries on:

East: Open place of Pandilla Shankar Reddy
West: GP Road, North: House of Lingala Narender
South: House of Ambala Thirupathi.

Is situated Chantaiahpally H/o. Kothakonda village of Bheemadevarapally mandal of Hanamakonda dist

Date: 15-12-2024

Sd/- **G. LAXMANA MURTHY,** ADVOCATE
20-123/1, Vidyanagar, Huzurabad. CELL: 94403 69866

'సహారా' పేమెంట్లు చెల్లించాలని పాదయాత్ర

ముల్కనూరులో పాదయాత్రగా వెళ్తున్న సహారా బాధితులు

భీమదేవరపల్లి, డిసెంబర్ 15 : సహారా పేమెంట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మండలంలోని ముల్కనూరులో అఖిల భారత సహారా బాధితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సహారా బాధితుల ఐక్యవేదిక అధ్యక్షురాలు పూజిత మిశ్రా మాట్లాడుతూ.. సహారా సంస్థ కోట్లాది రూపాయలు మోసం చేసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కేంద్రప్రభుత్వం అండదండలు లేకుంటే సహారా కంపెనీ ఎప్పుడో మూతపడేదన్నారు. పదేళ్లుగా సహారా కంపెనీపై తాము పోరాటం చేస్తున్నామని చెప్పారు. మండలంలోని ముల్కనూరు, పరిసర గ్రామాల్లో సహారా బాధితులు పెద్ద ఎత్తున ఉన్నారని తెలిపారు. సహారా సంస్థ పెద్ద కంపెనీ అని, పెద్ద పెద్ద సెలబ్రిటీలు ఇందులో ఉన్నారని పేద ప్రజలను నమ్మబలికారని, దీంతో పేదలు రూపాయి రూపాయి పోగేసి జమ చేసుకున్న డబ్బులను ఏజెంట్ల ద్వారా సేకరించి తీరా ఇప్పుడు బోర్డు తిప్పేసి బాధితులను కాళ్లకు చెప్పులు అరిగేలా తిప్పుకుంటుందని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలు, పోస్టాఫీసు వంటి వాటిల్లో నగదు జమ చేసుకోవాలి తప్పితే ప్రైవేట్ సంస్థలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఒకవైపు రెండేళ్ల క్రితమే సహారా కంపెనీ మూతపడిందని చెప్పుకుంటూ, మరోవైపు రెట్టింపు డబ్బులు చెల్లిస్తామని చెప్పి ఆ సంస్థ పలుచోట్ల ఇంకా ప్రజలను మోసం చేస్తున్నదని వివరించారు. బాధితులకు కంపెనీ నగదు చెల్లించేవరకు తమ పోరాటం ఆగదని తేల్చి చెప్పారు. అఖిల భారత సహారా బాధితుల ఐక్యవేదిక నాయకులు బాలయ్య, రాజేశ్వరి, నరేశ్, రవీందర్‌గౌడ్, సునీత పాల్గొన్నారు.

చారిత్రక సంపద పరిరక్షణకు కృషి..

మంత్రికి కోట్లాది సంవత్సరాల క్రితం నాటి వృక్ష శిలాజాన్ని అందజేస్తున్న టార్చ్ బృందం

హనుమకొండ, డిసెంబర్ 15 : రాష్ట్రంలోని వారసత్వ సంపద, చారిత్రక కట్టడాల సంరక్షణకు ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణ కోసం కృషి చేస్తున్న టార్చ్ బృందం ఆదివారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. కాకతీయులు నిర్మించినవే కాకుండా పలు ప్రసిద్ధ చారిత్రక నిర్మాణాలు, పురావస్తు శాఖ ఆదరణ నోచుకోని విలువైన వారసత్వ సంపద రాష్ట్రంలో శిథిలావస్థకు చేరుకుంటున్నదని టార్చ్ సంస్థ వ్యవస్థాపకుడు అరవింద్ పకిడే మంత్రికి వివరించారు. తెలంగాణలో ఎంతో ఘన చరిత్ర కలిగిన కేవలం 8 నిర్మాణాలను మాత్రమే కేంద్ర పురావస్తు శాఖ గుర్తించి వారి పరిరక్షణకు పూనుకుందని, కానీ ఇతర రాష్ట్రాల్లో ఈ సంఖ్య వందల్లో ఉందని తెలిపారు. ఏపీలో 130కి పైగా, ఛత్తీస్‌గఢ్‌లో 200లకుపైగా ఇతర రాష్ట్రాల్లోనూ ఈ నిర్మాణాలు వందల సంఖ్యల్లో గుర్తింపు పొందాయన్నారు. కానీ తెలంగాణ ఈ విషయంలో ఇప్పటికీ నష్టపోతున్నదని అరవింద్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించినవి దాదాపు 70 వరకు నిర్మాణాలు ఉన్నాయని, వీటన్నింటినీ కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలోకి తీసుకోవాలని మంత్రికి విన్నవించారు. పెద్దపల్లి జిల్లాలో కాకతీయ పాలకులు నిర్మించిన చంద్రవెల్లి ఆలయం ప్రస్తుతం ఆలనాపాలనా లేక శిథిలావస్థకు చేరుకుని కూలిపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఆ ఆలయ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. జీవ వైవిధ్యానికి తెలంగాణ కేంద్రంగా నిలుస్తున్నదని, ఇందులో భాగంగా కోట్ల సంవత్సరాల క్రితం మనుగడ సాగించిన జీవజాతులు శిలాజాలు (ఫాసిల్స్) రాష్ట్రంలో లభ్యం అవుతున్నాయని వీటి సంరక్షణ, పరిశోధనల కోసం ప్రత్యేకంగా ఫాసిల్ పార్క్ నిర్మించాలని కోరారు. కోట్లాది సంవత్సరాల క్రితం నాటి వృక్ష శిలాజాన్ని కిషన్ రెడ్డికి బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి, వీటి అమలుకు కృషి చేస్తానని, రాష్ట్ర అభివృద్ధి, పరిరక్షణ కోసం తానెప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు.

17న అసెంబ్లీ ముట్టడికి జీపీ ఉద్యోగుల పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న రాజు

శాయంపేట, డిసెంబర్ 15 : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెంబర్తి రాజు అన్నారు. ఆదివారం శాయంపేట జీపీలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. తెలంగాణలోని 33 జిల్లాల్లో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి లేబర్ యాక్ట్ ప్రకారం వేతనాలు పెంచాలని, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నట్లు సిబ్బందిని ఎవరి కేటగిరీల ప్రకారం వారిని గుర్తించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడి, ఈ నెల 17 తేదీన మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది అందరు హాజరై ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. మల్లేశం, రమేశ్, యాకయ్య, చేరాలు, రవి ఉన్నారు.

దేవాదుల పనులు వెంటనే పూర్తి చేయాలి

ఎల్కతుర్తి, డిసెంబర్ 15 : దేవాదుల కాల్వలు అసంపూర్తిగా ఉండడం వల్ల ఆయకట్టు రైతులకు నీరందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే కాల్వలను పూర్తి చేసి నీరందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం మరిపల్లి తిరుమల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దేవాదులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు రాబట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల కోసం తహతహలాడుతుందని, ఒకే దేశం, ఒకే ఎన్నిక సాధ్యమయ్యే పరిస్థితి లేదని, గతంలో జరిగినట్లే ఎన్నికలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని చెప్పారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఇన్ని ఏండ్లు అయినా విద్య, వైద్య, ఇండ్ల స్థలాలు దొరక్క నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్రి శ్రీనివాస్, కామెర వెంకటరమణ, శనిగరపు రాజ్‌కుమార్, నిమ్మల మనోహర్, తండ మొండయ్య, బొంత మల్లన్న, గడ్డం రాజనర్సు, ఆరెపల్లి చంద్రమౌళి, వేముల కుమారస్వామి, అశోక్‌రావు, రవి, పోచన్న పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌లో భవన నిర్మాణ పనులు ప్రారంభం

భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ, డిసెంబర్ 15 : సుబేదారిలోని రెడ్‌క్రాస్‌లో భవన నిర్మాణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మేయర్ గుండు సుధారాణి, పాలకవర్గంతో కలిసి శంకుస్థాపన చేశారు. అదే విధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాస్ రావు ద్వారా బన్ను ఆరోగ్యదా సేవ సొసైటీ ఫౌండర్ డాక్టర్ వీరమల్ల చరణ్‌జిత్‌రెడ్డి ఉచితంగా అందించిన 10 అత్యాధునిక (అమెరికా) బెడ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం తలసేమియా పిల్లలతో మాట్లాడి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి తలసేమియా పిల్లలకు పింఛన్ అందేలా కృషి చేస్తానని తెలిపారు. రక్తదానంలో తొలి స్థానంలో నిలుస్తున్న రెడ్ క్రాస్ సేవలను ప్రశంసించారు. ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ఉన్న రెడ్ క్రాస్‌రోడ్‌లా హనుమకొండలో రెడ్‌క్రాస్ ఎదురుగా వున్న ప్రధాన రహదారిని 'రెడ్ క్రాస్ రోడ్' గా నామకరణం చేయాలని ఎమ్మెల్యే మేయర్‌ను కోరారు. రెడ్ క్రాస్ సిబ్బందికి నివాస స్థలాలు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, ట్రెజరర్ బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర ఎంసీ సభ్యుడు ఈవీ శ్రీనివాస్ రావు, జిల్లా సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, డాక్టర్లు మాగంటి శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, సీహెచ్ సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ల రమణారెడ్డి, కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్స్‌కు అండగా ఉంటా..

న్యూశాయంపేట : ట్రాన్స్‌జెండర్స్‌కు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని అన్నారు. కాజీపేట ఫాతిమానగర్‌లోని బాలవికాస కేంద్రంలో ట్రాన్స్‌జెండర్ రాష్ట్ర అధ్యక్షురాలు ఓరుగంటి లైలా అధ్యక్షతన జరిగిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ట్రాన్స్‌జెండర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో తొలిసారి 44 మంది ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్‌లుగా నియమించడం, 33 జిల్లాల్లో ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌ల ఏర్పాటు గర్వకారణమని, వరంగల్‌లో కూడా ఆసక్తి ఉన్నవారిని పోలీస్ శాఖలో ఎంపిక చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులతో చర్చలు జరుప